# పెద్దమనిషి

## బింగి సత్యనారాయణ


ఐదు పదులు దాటుతున్న కామేశ్వరావు ఎన్నడూ భార్య సుప్రభాత సేవతో నిద్ర లేవనివాడు, ఈ మధ్యన ఠంచనుగా ఆరుగంటలకే నిద్ర లేస్తున్నాడు తనకు తానే. లేవటం లేవటంతోనే దాబామీదికెళ్తాడు. ఇంటి చుట్టూ ఏపుగా ఎదిగిన కొబ్బరిచెట్లు చుట్టుతా వున్న ఆ పచ్చని ప్రకృతి వీక్షణ వలన పొందే మానసిక ప్రశాంతతకు కాబోలు! పైకి వెళ్ళి అటూ ఇటూ పచార్లు చేస్తూ, తెలిసిన నాలుగైదు ఆసనాలు వేస్తూ, గంట సమయం వెచ్చించిగాని కిందికి రాడు. ఆ సమయంలో ఇంటి ఎదురుగా కొత్తగా వచ్చి పడ్డ సిమెంట్ సంచుల గుడిసెలు, వారి జీవనశైలి, భాష చూస్తేనే ఒళ్ళు మండిపోయేది.

అందులోని వారూ కాలనికి సడక్ యోజన పథకం కింద సిమెంట్ రోడ్డు వేయటానికొచ్చిన కార్మికులు. తన అందమైన బంగ్లా ముందు దఅసహ్యంగా ఉన్నా గుడిసెలను ఖాళీ చేయించాలని ఒకటి రెండుసార్లు ప్రయత్నించి విఫలుడైనాడు. కారణం ఆ స్థలం తనది కాదు గనక. కాని అసహ్యమనే మాట ఒకప్పుడు. అదీ కింద గేటు దగ్గర నిలబడి చూసినప్పుడో, ఆఫీస్‌కు వెళ్ళేటప్పుడో. ఏ శుభసమయాన పైకి వెళ్ళడం ప్రారంభించాడో, మనసులో నిండినాభావన అడుగంతా తుడిచిపెట్టుకు పోయింది. ఎందుకంటే తనిప్పుడు పైనుండి చూస్తున్నాడుగా. కింది నుండి చూసినప్పుడు ఏర్పడ్డ భావన, డాబా మీదికెళ్ళగానే లేకపోవ టానికి సంబంధంగాని, కారణముగానీ లేక పోలేదు. ఎదురుగానున్న కార్మికులు పొద్దునే లేచి స్నానాదికాలు కానిచ్చి, మూడురాళ్ళ పొయ్యిమీద ఉడికించిన ఇంత ముద్ద గబగబా తిని, మిగతాది సద్దికట్టుకుని, ఎండకన్ను పడక ముందే ఉరుకుల పరుగులతో పనిమీద పడటం వారికలవాటు. ఆ సమయంలోనే పని జరుగుబాటు బాగా అవుతుందని వారి నమ్మ కం. ఇక కామేశ్వరరావు పైనుండి భావుకతతో. తన్మయత్వం మునిగి చూసే చూపులకి. కార్మికుల దినచర్యలో ఉండే శ్రమైక సౌందర్యం కన్నా, వేరే సౌందర్యానికి విస్ఫారితాలౌతాయి. ఎందుకంటే ఆ సమయంలో ఎదురుగానున్న ఆడవారు స్నామాచరిస్తారు. చిరుగుపాతలతో గూడిన సిమెంట్ సంచులతో నిర్మించుకున్న బాత్‌రూమ్‌పైనే అతని దృష్టి. గాలికి అటూ ఇటూ ఊగుతూ ఉండేదాని వయసులోనున్న అమ్మాయిలు సాన్నమాడుతుంటే లొట్టలు వేస్తూ, పొడారిన గొంతుతో, రెప్ప వేయకుండా చూడటం ఏ క్షణాన మొదట చూశాడోగానీ, ఆ క్షణం నుండి, ఎవరికి అనుమానం రానీ కుండా, తన పనిని తాను నిరాటంకంగా కానించుకుపోతున్నాడు. "డాడీ వేడినీళ్ళు రెడీ" అనుకుంటూ మెట్లెక్కి వస్తున్న తన ఒక్కగానొక్క కూతురు లావణ్య గొంతు విని ఉలిక్కిపడి, తానా వీక్షణ కార్యక్రమాన్ని మధ్యలో ఆపి, గబగబా వెళ్ళి అదివరకే పరిచి ఉన్న జంబు ఖానాపై ప్రాణాయమ భంగిమలో చటుక్కున స్థిరపడ్డాడు. పైకొచ్చిన లావణ్య, ఎంతో నిమయనిష్టలతో చేస్తున్న తండ్రి వంక చూసి అబ్బురపడింది. మరోమారు పిలవాలనుకున్న తను డిస్ట్రబెన్స్ కలుగుతుందేమోననే ఉద్దేశంతో విరమించుకుని చూస్తూ నిల్చుంది. ఆ భంగి మని ఉపసంహరిస్తున్నవాడిలా కళ్ళు మెల్లిగా తెరిచి కూతురివేపు చూసి చిర్నవ్వు చిందిం చాడు.

పైకి లేచి, "పద బేబీ!" అన్న తనతో చూడాల్సింది మిగిలిపోవటంతో కాసింత బాధ లేకపోలేదు. కిచెన్‌లో ఏదో టిఫిన్ చేసే ప్రోగ్రాంలోనున్న కామేశ్వరావు భార్య సరిత భర్తవేపు జూసి, "అయ్యగారు డాబామీదికెళితే కిందికి దిగటమే మరిచిపోతున్నారీమధ్య " అంది దీర్ఘం తీస్తూ. ఆ మాటకు తత్తరపడుతూ "అది .. ఆ యోగా చేస్తున్నానే" అన్నాడు.

"ఇంటి ముందున్న అంత పెద్ద లాన్‌లో చేయక, డాబామీదికెందుకో కొత్తగా" అంది గిన్నెలో గరిటె తిప్పుతూ.

"అది.. ఒక్క ప్లేస్‌లో చేస్తుంటే మొనాటనీ ఫీలవ్వాల్సి వస్తుంది. అందుకనే ప్లేస్






మార్చాను" భార్య మరోమాట అడిగే లోపే కూతురిని అడిగాడు.

"లావణ్యా! నీ ఎగ్జామ్ ఎప్పుడు?"

"నెక్స్ట్‌మంత్ సెకండ్ నుండి. ఐనా ఈ విషయం నిన్న నైటే అడిగావుకదా డాడీ!" జ్ఞప్తికి తెచ్చుకున్నవాడిలా.

"ఔనవును కదూ! మరిచిపోయాను" అన్నాడు కాస్త కంగారుగా.

"డాడీ మీరు త్వరగా స్నానం కానిస్తే టిఫిన్ చేద్దాం"

"ఓకే బేబీ! జస్ట్ ఫైవ్ మినిట్స్" అంటూ బాత్ రూమ్‌లోకి దూరాడు. ప్లేట్లో ఇడ్లీ వేస్తూ సరిత,



# ముగ్గురం కాసేపు...

ఎడారుల్ని
చెరిపేసి
వసంతాల్ని గుమ్మరిస్తుంది.
హఠాత్తుగా ఒయాసిస్సులు మొలిచి
జీవన స్పృహా హృదయము నిండా
తడితడిగా
అనుభవాలు పక్షుల దండలయి
తలమీంచి ఎగురుకుంటూ
పోతాయి.
ఆకాశంలో జరీదారం గుచ్చినట్టు
బట్టతల సిమెంటు అరుగుల మీద
లతలై పెనవేసుకున్న వెంట్రుకలు
పండిపోయిన అనుభవాల్ని
గుభాళిస్తాయి.
మాట ఢంకా బజాయిస్తుంది.
హృదయము నిండా యవ్వన స్పృహ
మురికి కాల్వల్ని మల్లించే చైతన్య
స్పృహను
ప్రశంసించే చైతన్యగుణం
మనిషిని బ్రతికిస్తుంది.
చేయకపోయినా ఫర్వాలేదులే
మంచిని తలుచుకున్నా
మనిషి సగం బ్రతికినట్టే కదూ!
కాసేపు రాజకీయం జెండా
కాసేపు జీవితపు ఎజెండా
కాసేపు అనుభవాల పూలదండా
రస్నాలో కరిగిన మంచుముక్కలా
హృదయంలోకి జారిపోతుంది.
ఎవరి కుర్చీల్ని వాళ్లు మోసుకుంటూ
ఎవరి జ్ఞాపకాల్ని వాళ్లు
పదిలపరుచుకుంటూ
మెట్లమీద అడుగుల్ని
ముద్రించుకుంటూ
మనసులో ఒకర్నొకరు
అనువదించుకుంటూ
ముగ్గురం కాసేపు... కాసేపు
ముగ్గురం.........
ఓ సాయంత్రం బ్రతికింది.......

– చిత్తలూరి సత్యనారాయణ

"అన్నట్టూ ఇంకెన్నాళ్లూ మన ఇంటి ముందర ఆ గుడిసెలూ? నిన్న మావొదినొచ్చి మాటల సందర్భంలో అవి చూసి ఏదో అంటే నాకు తల కొట్టేసినట్టయ్యింది. ఐనా మీరెప్పుడో వెళ్ళగొడ్తానని చిందులు వేశారు. ఇప్పుడు ఆ మాటే మరిచిపోయినట్టున్నారు"

"ఔను డాడీ! మన హౌస్ ముందు అగ్లీగా ఉన్నాయి"

ఏం మాట్లాడక కామేశ్వరావు మౌనంగా తింటున్నాడు. ఇదివరకయితే ఆ విషయం ప్రస్తావనకొస్తే ఇల్లెత్తు ఎగిరిపడేవాడు. కాని ప్పుడు తన వీక్షణానందాన్ని వూరికే వదులుకోవటం ఇష్టం లేదతనికి. "ఏం మాట్లాడరేమండీ"

"చెప్పానులేవే! వేస్తున్న రోడ్డు పనులు రెండు మూడ్రోజుల్లో అయిపోతాయట. అది కాగానే వెళ్ళిపోతారట. ఐనా వాళ్ళూ మనలాగే మనుషులే కదే! అలాంటివారుండబట్టేకదా ఇలాంటి పనులు చేయలేం కదా! ఏసీలోనో, ఫ్యాను గాలి కిందో నిత్యం కూర్చునే మనం, కేవలం ఒక్క గంట వారి పని చేయగలమా చెప్పు. ఇంత చదువుకుని మానవత్వం మరిస్తే ఎలా చెప్పు! అందుకనే అప్పుడు తెలిసో తెలియకో ఖాళీచేయించా లనుకున్నాను గానీ, ఇప్పుడు చెప్పలేను. చెప్పను కూడా. వాళ్ళిష్టం వచ్చినన్నిరోజులుండనీ. వాళ్ళుండడం మనకేమి ఇబ్బంది? వాళ్ళపని వాళ్ళది మన పని మనది. ఐనా వాళ్ళ పని కాగానే మనం ఉండమన్నా ఉండరు" అంటూ చేతులు కడిగేశాడు. కామేశ్వరావు మాటలు విన్న తల్లీ కూతుళ్ళు విస్మయంగా చూస్తూ ఉండిపోయారు. తన మనసులోని భావన తెలియనివారిని చూసి లోలోపల నవ్వుకున్నాడు.

* * *

"ఔను డాడీ వాడే! డైలీ అదోలా చూసి" అంది అప్పుడే కాలేజీ నుండి వచ్చిన లావణ్య నీళ్ళు నిండిన కళ్లతో. తన కూతురి కంట నీరు చూసేసరికి ఎక్కడలేని ఆవేశం తనలో చోటు చేసుకుంది. చదువుతున్న పేపర్‌ని కింద విసిరేసి, వీరావేశంతో కూతురిని వెంటేసుకుని చకచకా బయటికి నడిచాడు.

"ఎవరో వాడు చూపెట్టు" అన్నాడు ఉక్రోషంగా.

"అక్కడ నల్లగా నిల్చుని బీడీ తాగుతున్నాడేవాడే"

ఒక్క ఉదుటున పరిగెత్తుకెళ్ళి, వాడి కాలరందుకుని రెండు మూడు పీకాడు. ఆ విసురికి వెల్లకిలా పడ్డాడు. వాడుతాగిన మత్తులో ఉన్నాడు. ఆ దెబ్బలకు పెద్దగా చలించలేదు. రాత్రి వంట చేయడానికి సిద్ధమవుతున్న కార్మికులందరూ ఈ హఠాత్పరిణామాన్ని గమనించి పరుగున వీరివద్దకొచ్చారు. పడ్డవాణ్ణి కాలరందుకుని పైకి లేపి, "ఏరా ఒళ్ళెలా ఉంది?" ఇంతలో ఓ పెద్దాయన ముందుకొచ్చి, "ఏమయింది సారూ! మావాడ్ని గొట్టిన్రు ఏమన్న తప్పుజేసిండా?" అన్నాడు దీనంగా.

"ఏం జేసిండో మీవాడ్నే అడుగు" మైకంతో కమ్ముకుపోతున్న కళ్ళతో, "నేనేం జెసిన?" అన్నాడు స్థిరంగా. అతని కాలర్ మాత్రం వదల్లేదు కామేశ్వరరావు. ఈసారి ఇరుగు పొరుగువారు కూడా వచ్చారు.

"వీడు.. వీడు నా కూతురిని ఏదో రకంగా చూస్తూ సైగలు చేస్తున్నాడట"

"నేనెప్పుడుజూసిన?"

"ఏయ్ బుఖాయించకు. నన్ను రోజూ ఏదోరకంగా చూసి వెకిలిగా నవ్వుతూ సైగలు చేయటం లేదూ?" అంది లావణ్య.

"ఆడపిల్ల కావాలని అవద్దమాడదు. ఐనామీరు ఏం పన్మీద వచ్చిన్రో, గదిజూస్కోవాలెగాని, గీవేం చాతలు. ఒపారి ఈపు పల్గొడ్తెగాని సక్కగారు" అంది గుంపులో ఓ గోవింద కంఠం.

"సారూ! మీకుదండం బెడ్తా. మావాడు తెల్వక జూసిండు. గీసార్కి ఇడ్సిపెట్టున్రి. మల్లోపారి మీ బిడ్డ రోకు కన్నెత్తి జూడడు. నామీద ఒట్టు" అన్నాడు అర్థిస్తూ అతని తండ్రి.

"గదిగాదు నాయినా! నే జెప్పేది జర ఇనుండ్రి. నేను" పెధెల్మని అతని చెంపమీద తండ్రి చేయి పడింది. చెంప పట్టుకుని తండ్రి వంక మత్తు వదిలిన తడి కళ్ళతో బెరకు బెరకుగా చూశాడు.

"నడ్వు! ఇండ్లకు నడ్వు నీయమ్మ" అన్నాడు పళ్ళు నూరుతూ.

"ఎక్కడ ఉండాల్సినోళ్ళు అక్కడుండాలి. ఏదో నీ ముఖం చూసి విడిచిపెడుతున్నా ఆ! " అంటూ కామేశ్వరరావు కాలరొదిలి వెనుతిరిగాడు.

"గదే మీలాంటి ఉన్నోళ్ళు. తన బిడ్డ జూడొందంటరు. గదే అల్లయితే మాలాంటోల్లని సూడొచ్చు" అన్నాడు నల్లనివాడు.

"ఎందిరా మల్ల నువ్వు! నోర్ముయ్. మల్లింకోమాట మాట్లాడితే జూడు. నద్వు లోపల్కి. నాగిట్ల కోసం వస్తే జూడు" అని గద్దించాడు.

"అగు నాయనా! గీపెద్దమన్సి. నేను వూకనే జూసినగళ్ళబట్టి గొట్టిండు. గాయనకే ఉందా బిడ్డా? మనగిట్ల లేదా?"

"ఏందిరా నువ్వనేది?" అన్నాడు విసుగ్గా.

"అవ్‌నాయనా! గీపెద్దమన్సి. యాదన్నబిడ్డ, చంద్రన్న, మల్లన్న బిడ్డలు తానం జేస్తుంటే బంగ్లా మీదికెళ్ళి రోజూ తొంగితొంగి జూస్తడు. గదేంది మల్ల. గట్ల జూస్తే తప్పులేదా? గది ఎవ్వల్లు అడ్గరూ" అన్నాడు ఆవేశంగా వస్తున్న కన్నీళ్ళని తుడుచుకుంటూ. వెళ్తున్న కామేశ్వరరావు గుండెల్లో పిడుగు పడ్డట య్యింది. చుట్టూ ఉన్నవారు ఒక్కసారిగా ఆశ్చర్యపోయి కామేశ్వరావు వేపు చూపు మరల్చారు. ఒక్క క్షణం ఆలస్యం చేస్తే బాగుండదనుకుని, "ఏయ్ ఏం మాట్లాడుతున్నావు. నిన్ను కొట్టినందుకు నా మీద లేనిపోని అభాండాలు వేస్తున్నావా? నేనేంటి నా వయస్సెంటీ?" అన్నాడు గర్జిస్తూ కామేశ్వరావు. అంతలోనే లావణ్య,

"ఛేయ్ తాగున్నావ్ ఏం మాట్లాడుతున్నావో తెలుస్తోందా? లేనిపోనివి కల్పించి చెప్పి, నల్గురిలో మమ్మల్ని నవ్వులపాలు చేద్దామనుకుంటున్నావా?" ప్రశ్నించింది.

"వూకోవమ్మా నేనేం బగ్గ తాగలేదు. నాకేందామాక్ కరాబ్ కాలేదు. నేను జూసింది అన్న.." ఈసారి గుడిసెవాళ్ళు మొత్తం అక్కడికొచ్చారు.

"ఏయ్ అనవసరంగా నామీద నిందలు వేయకు" అన్నాడు కామేశ్వరావు తొట్రుపాటుగా.

రెండు నిముషాల క్రితమే మార్కెట్ నుండి వచ్చిన సరిత, "మావారి గురించి నువ్వేమనుకుంటున్నావు?" అంది.

"నేనేం అవద్దం జెప్తుతుననుకున్నా. గట్లయితే నీ బిడ్డమీద ఒట్టెమయను. లేకుంటే నేనన్నా మాయమ్మమీద ఒట్టేస్తా"

"వేయ్‌డాడీ! నా మీద ఒట్టేసి చెప్పు" అంటూ తండ్రి ముందరకొచ్చి నిలబడింది లావణ్య.

"వేయండి. ఇంతదాక వచ్చాక ఆలోచిస్తారేం?" అంది సరిత.

ఆలోచనలో పడ్డాడు కామేశ్వరావు. ఎన్నో నోములు, వ్రతాలు, తీర్థయాత్రలు తిరిగితే పుట్టిన సంతానం లావణ్య. అలాంటి తనమీద ఒట్టేయాలా!వద్దా! అనే మీమాంసలో పడిపోయాడు. కొన్ని నిముషాలవరకు అతని నుండి ఏ స్పందన రాకపోవటంతో, అర్ధమయిన వారు గుసగుసలాడుకుంటూ అక&కడి నుండి తిట్టుకుంటూ వెళ్ళిపోయారు. చివరగా అక్కడ మిగిలింది లావణ్య, సరిత, తల దించుకు నిల్చున్న కామేశ్వరావు. వారికప్పుడర్ధమయ్యింది. ఎన్నడూ లేంది. ఈ మధ్యన డాబా మీదికి ఎందుకెళుతున్నారోనని. సిగ్గుతో చితికిపోయిన మొగంతో తల కాస్త ఎత్తి, భార్య కూతురి వంక చూశాడు. ఛీత్కారభావంతో కూడిన అసహ్యపు చూపులను క్షణం చూడలేక చప్పున దించుకున్నాడు. వారు ఇంట్లోకి నడిచారు. ఇప్పుడక్కడ అవమాన భారంతో కామేశ్వరావు ఒక్కడే నిలబడ్డాడు. ❀



ఇంటింటి పజ్యాలు

ఆ
రు
ద్ర



## పిల్లి మంత్రం


**మా** పెరట్లో పొదలాగ ఉందొక
బొండుమల్లి
ఆ గుబురులో మాటువేస్తుందొక
గండుపిల్లి

ఆ ప్రాంతాల తిరిగేదొక ఊసరవెల్లి
అది చనిపోయాక వస్తుందా మళ్ళీ
మళ్ళీ

అన్నీ భక్షించే ఈ కలికాలపు పిల్లులు
ఎందుకు తినగూడదు మా
మంచంమీది నల్లులు?

మీకు తెలుసా?

## రైల్వే రంగంలో ప్రగతి



**మ**న రైలుబళ్ళు సురక్షితంగా, మరింత వేగంగా నడపాలంటే నాణ్యమైన రైలు పట్టాలు అవసరం. మన రైల్వే వ్యవస్థ దాదాపు ఒక లక్ష కిలో మీటర్ల పైగా రైల్వే ట్రాకు కలిగి వున్నది. ఇంత ట్రాకుని నిరపాయంగా నిర్వహించాలంటే ఇండియన్ రైల్వేస్ ఏటా 5000 కిలో మీటర్ల రైలు పట్టాలను మారుస్తూ వుండాలి. అంటే సాలీనా 7 లక్షల టన్నుల పట్టాలు కావాలన్నమాట. ఈ పట్టాల తయారీ మొత్తం భిలాయ్ ఉక్కు కర్మాగారం చేస్తుంది. రెళ్ళ వేగం పెరగడంతో రైలు పట్టాల నాణ్యతని పెంపు చేయటం చాలా అవసరమైంది. తదనుగుణంగా భిలాయ్ రైలు మరియు స్ట్రక్చరల్ మిల్, తమ డిజైనులు మార్చి ప్రస్తుతం క్లీనెస్ట్ రైల్సు తయారీకి ఉపక్రమించింది. ఈ పట్టా నాణ్యతతోబాటు రైలు పట్టాల పొడవు కూడా 80 మీటర్లకి పెంచి (పాత 13 మీటర్ల నుండి) రైలు పట్టాల తయారీలో అంతర్జాతీయ ప్రమాణాలు సాధించింది. ఈ పొడుగు రైలు పట్టాలని, మార్చే ట్రాక్ స్థలంలోనే వెల్డింగ్ చేసుకొని, నడిచే రైళ్ళ బరువు, వేగానికి అనుగుణంగా ఎంత పొడవుకైనా రైల్ ట్రాక్ వేసుకోవచ్చు. ట్రాకులో నట్లు, బోల్టులు లేకపోవటంతో అతి బరువైన రైళ్ళు కూడా ఎంతో చక్కగాను, వేగంగానూ నడుస్తాయి. ఈ నాణ్యతా ప్రమాణాలతో భిలాయ్ ఉక్కు కర్మాగారం ప్రపంచంలో ఆస్ట్రేలియా దేశం తర్వాత రెండవ స్థానం సంతరించుకున్నదంటే గర్వించదగిన విషయం.

**– వి.కె. మోహన్**